హైదరాబాద్ వార్త



# శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి

## ఖైరతాబాద్‌లో శరవేగంగా ఏర్పాట్లు



గణపతి ఉత్సవాలకు మరో 5 రోజులు మాత్రమే ఉండడంతో ఖైరతాబాద్ బారీ గణపతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం గణపతి ఫినిషింగ్ పనులు పూర్తిచేసి.. ఆర్టిస్టులు రంగులద్దే పనులు ప్రారంభించారు.ఈసారి ఖైరతాబాద్ గణపయ్య శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనమివ్వనున్నాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో శాంతమూర్తిగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల త్రిశక్తి సమేతుడిగా రూపుదిద్దుకుంటున్నాడు. గణపయ్యకు ఇరువైపులా ఉండేలా పూరి జగన్నాథుడు సుభద్ర, బలరాముడి సహా లక్ష్మీ సమేత హయగ్రీవస్వామి, ఖైరతాబాద్ గ్రామ దేవతగా పిలువబడే గజ్జెలమ్మ అమ్మవారిని తీర్చిదిద్దుతున్నారు. అయితే, ఇప్పటికే పెద్ద ఎత్తున సందర్శకులు వస్తూ సెల్ఫీలు, ఫొటోలు, వీడియోలు తీస్తూ సందడి చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంగణం సందడిగా మారింది.

# కారులో మంటలు

## తప్పిన పెనుముప్పు

## పాతబస్తీలో ప్రమాదం

**చార్మినార్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ మదీనా ప్రాంతంలో వెళుతున్న కారు నుంచి ఆకస్మాత్తుగా మంటలు వచ్చాయి.

ఇది గమనించిన కారు డ్రైవర్ కారు నుంచి బయటకు దిగి పోయాడు. కారు మొత్తం పొగ వ్యాపించింది. కారులోని మంటలను ఆర్పివేయటంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# అవసరం లేకున్నా.. అదనపు విద్యుత్ లోడు

- కొత్త కనెక్షన్లకు డిస్కం షాక్
- వినియోగంతో సంబంధం లేకుండా గదుల ప్రాతిపదికన కేటాయింపు
- సింగిల్ బెడ్‌రూంకు 2కిలోవాట్లు
- ..డబుల్ బెడ్‌రూంకు 5కిలోవాట్లు 3బిహెచ్‌కే ఇంటికి 10,
- ఫోర్‌బిహెచ్‌కేకు 15కిలోవాట్ల కనెక్టివిటీ లోడ్
- పేద, మధ్యతరగతికి పెను భారం



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కొత్త కనెక్షన్ల వినియోగదారులకు షాక్ ఇవ్వనున్నాయి. అపార్ట్‌మెంట్లు, మల్టీస్టోరేజ్, హైరేజ్ బిల్డింగ్స్‌లోని గృహాల విద్యుత్ కనెక్షన్లు మరింత భారం కానున్నాయి. వినియోగదారుని అవసరం, అభిప్రాయంతో సంబంధం లేకుండా డిస్కమే స్వయంగా కనెక్టివిటీ లోడును నిర్ణయించడం, ఆ మేరకు ఖచ్చితమైన నిబంధనలను తీసుకురావడం వల్ల ఆయా గృహ విద్యుత్ వినియోగదారులు మరింత ఆర్థిక భారాన్ని మోయకతప్పనిపరిస్థితి నెలకొంది. సింగిల్ బెడ్‌రూమ్ ఇంటికి రెండు కిలోవాట్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇంటికి ఐదు కిలోవాట్లు, త్రిబుల్‌బెడ్‌రూమ్ ఇంటికి పది కిలోవాట్లు, నాలుగు అంతకంటే ఎక్కువ బెడ్‌రూమ్‌లున్న ఇంటికి 15 కిలోవాట్ల లోడును తప్పని సరి చేసింది. ఆ మేరకు ఆయా వినియోగదారులంతా దరఖాస్తు సమయంలో ఆయా కిలోవాట్లకు నిర్ధేశించిన ఫీజు మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. ఫలితంగా కొత్తగా ఇళ్లు నిర్మించుకోవాలని భావించిన వారిపై గతంతో పో లిస్తే మరికొంత అధనపు భారం తప్పడం లేదు.

ప్రస్తుతం గ్రేటర్ జిల్లాల్లో 64 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో 53 లక్షల గృహ, మరో 8 లక్షల వాణిజ్య విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. సాధారణ రోజుల్లో గ్రేటర్ ఫీక్ విద్యుత్ డిమాండ్ 68 నుంచి 70 మిలియన్ యూనిట్లు నమోద వుతుండగా...అదే వేసవిలో 90 మిలియన్ యూనిట్లు దాటు తోంది. దీనికి తోడు నెలకు సగటున 2500పైగా కొత్త విద్యుత్ కనెక్షన్లు వచ్చి చేరుతున్నాయి. మెజార్టీ నిర్మాణ సంస్థలు/ బిల్డర్లు భవిష్యత్తు గృహ విద్యుత్ అవ సరాలను పరిగణలోకి తీసుకోవడం లేదు. ఒక్కో ప్లాటుకు ఒక కిలోవాట్ చొప్పున కనెక్టివిటీ లోడును నిర్ణయించి, ఆ మేరకు కిలోవాట్‌కు రూ.1616 ఫీజు చెల్లించి కొత్త కనెక్షన్లకు దరఖాస్తు చేస్తున్నారు. తీరా గృహ ప్రవేశం తర్వాత ఎంచుకున్న లోడుకు మించి విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. సామర్థ్యాకి మించి విద్యుత్‌ను వినియోగించడం వల్ల వేడికి వైర్లు ఒత్తిడికి లోనై కాలిపోవడంతో పాటు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల తీవ్రమైన ఒత్తిడికి లోన వుతున్నాయి. లో ఓల్టేజ్ కారణంగా సరఫరాలో హెచ్చుతగ్గుల సమస్య తలెత్తి..ఇంట్లో విలువైన విద్యుత్ గృహోపకరణాలు కాలిబూడిదైపోతున్న విషయం తెలిసిందే. అదే భవిష్యత్తు అవసరాల మేరకు ముందే కనెక్టివిటీ లోడును ఎంపిక చేసుకుంటే ఈ సమస్యలు ఉండవని దక్షి ణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ స్పష్టం చేస్తోంది. ఇంటి నిర్మాణ ప్లాన్, కిచెన్లు, పడకగదుల నిష్పత్తి ఆధారంగా కనెక్షన్లు, కనెక్టివిటీ లోడును ముందే ఎంపిక చేసుకోవడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చని భావించి, ఆ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అదే కొత్తగా ఇళ్లు నిర్మించుకుని, విద్యుత్ కనెక్షన్లు పొందాలని భావించిన పేద, మధ్య తరగతి ప్రజలపై డిస్కం నిర్ణయం భారంగా మారబో తుందనే విమర్శలు లేకపోలేదు.

**కొత్త కనెక్షన్ల ఖర్చురెట్టింపు ...**

నగరం వేగంగా విస్తరిస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డుకు అటు, ఇటుగా అనేక కొత్త అపార్ట్‌మెంట్లు, మల్టీ స్టోరేజ్ భవనాలు, హైరేజ్ నిర్మాణాలు వెలుస్తున్నాయి. కేవలం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులే కాదు దేశవిదేశాలకు చెందిన బహుళజాతి కంపెనీలు ఇక్కడ భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

ఇతర ప్రాంతా లకు చెందిన యువతీ, యువకులు ఉన్నత చదువులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వెతుక్కుంటూ వచ్చి, ఆ తర్వాత ఇక్కడే స్థిరపడుతున్నారు. కొంత మంది సొంతంగా ఖాళీ స్థలాలు కొనుగోలు చేసి, ఇళ్లు నిర్మించు కుంటుంటే...మరికొంత మంది ప్రముఖ నిర్మాణ సంస్థలు చేపట్టిన అపార్ట్‌మెంట్లు, హైరేజ్ భవనాల్లోని ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారు. వినియోగదారుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా ఆయా నిర్మాణ సంస్థలకు తక్కు వ కనెక్టివిటీ లోడు కనెక్షన్లు తీసుకుంటున్నాయి. ఆతర్వాత సరఫరాలో హెచ్చు తగ్గుల సమస్య తలెత్తి, ఇంట్లో విలువైన వస్తువులు కాలిపోతున్నాయి.

ఈ సమయంలో ఆయా వినియోగదారులంతా విద్యుత్‌శాఖపై విమర్శలు గుప్పిస్తున్నారు. నిజానికి గతంలో ఏడాది సగటు విద్యుత్ వినియోగాన్ని పరిగణలోకి తీసుకుని, కనెక్టివిటీ లోడుకు మించి విద్యుత్‌ను వినియోగించన వారికి నోటీసులు జారీ చేసేవారు. డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేసి, ఆ మేరకు పబ్లిక్ డీటీఆర్, సబ్‌స్టేషన్లలోని పవర్ ట్రాన్స్‌పార్మర్ల సామర్థ్యాన్ని పెంచేవారు. యాజమాన్యం ఏకపక్ష నిర్ణయంతో ఆయా వినియోగదారులంతా విద్యుత్ కనెక్షన్ల కోసం గృహ ప్రవేశానికి ముందే భారీగా ఖర్చు చేయాల్సి వస్తుం డటం ఆందోళన



నాలాలో మృతదేహం దృశ్యం

# నాలాలో మహిళ గల్లంతు

## లింగంపల్లిలో తేలిన మృతదేహం

## పారిశుద్ధ్య కార్మికురాలిగా గుర్తించిన అధికారులు

## ప్రమాద వశాత్తూ పడి ఉంటుందని అనుమానం

**సైబరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** జీహెచ్‌ఎంసీ కార్మికురాలి మ ృతదేహం లింగంపల్లి నాలాలో కొట్టుకు రావడం సంచల నంగా మారింది. జీహెచ్‌ఎంసీలో కార్మికు రాలిగా పనిచేస్తున్న మహిళ నాలాలో పడి మ ృతిచెందగా, ఆమె మ ృతదేహం నాలాలో కొట్టుకు వచ్చింది. చందానగర్ మిగతా 3లో



నమిత కుల్ శ్రేష్ట

# బేగంపేట యువతికి మిసెస్ ఇండియా కిరీటం

**బేగంపేట ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఢిల్లీలో ఈ నెల 11నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన వీజీ మిసెస్ ఇండియా పోటీల్లో బేగంపేటకు చెందిన నమిత కుల్ శ్రేష్ట టైటిల్ దక్కించు కుంది. ఈ మేరకు గురువారం బేగంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో నమిత కుల్ శ్రేష్ట కుటుంబసభ్యులు వివరాలను తెలియ జేసారు. దేశ వ్యాప్తంగా 700 మంది మహి ళలు పోటీల కోసం దరఖాస్తు చేసుకోగా చివరి నాలుగు రోజుల వ్యవధిలో జరిగిన ఫైనల్ పోటీలకు 56 మంది ఎంపికయ్యారని తెలి పారు. అందులో కఠినమైన రౌండ్లు, సవాళ్లతో కూడిన పోటీల్లో న్యాయ నిర్ణేతలు అడిగిన ప్రశ్నలకు సరైన, ఆకట్టుకునే మిగతా 3లో

## స్టాండింగ్ కమిటీలో

# 32అంశాలు ఆమోదం

### హెచ్‌సిటీ పనులు, షాపుల అద్దెలు.. స్ట్రీట్‌లైన్ల నిర్వాహణ



స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ విజయలక్ష్మి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** స్టాండింగ్ కమిటీ సమావేశం 32, అంశాలు, 7 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదం తెలిపినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం మేయర్ అధ్యక్షతన నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌తోపాటు సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సభ్యులు నానల్ నగర్ వార్డులోని టోలిచౌకి ఫ్లైఓవర్ కింద నిర్మించిన 18 కొత్త వెండింగ్ షాపులను 3 సంవత్సరాల పాటు టెండర్ కమ్ ఓపెన్ బహిరంగ వేలం ద్వారా ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. అలాగే ఇరవై ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ గడువు ముగిసిన ఖాళీ షాపులకు బహిరంగ వేలం నిర్వహించడానికి గడువు ముగిసిన లీజులను పొడిగించడానికి, అద్దె పెంచడానికి అనుమతి కోరుతూ కమిటీ ఆమోదం. నెహ్రూ నగర్‌లోని మున్సిపల్ క్వార్టర్ అలాగే నగరంలో ఉన్న 404 ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ,కొత్త సిగ్నల్స్ స్థాపన కోసం 72.31 కోట్లతో టెండర్లు ఆహ్వానించడానికి కమిటీ ఆమోదం. అలాగే స్ట్రీట్ లైట్ల ఈ ఈఎస్ఎల్ టెండర్ పూర్తయిన నందున 897 కోట్లతో టెండర్లు ఆహ్వానించడానికి కమిటీ ఆమోదం.

హైడ్రా నుండి జి హెచ్ఎంసి కి రిపార్టేషన్ ఔట్ సోర్స్ స మరో 67 మంది డ్రైవర్స్ యు బి డికి అలాట్ చేసి వినియోగించుకోనుటకు అనుమతి. అలాగే హైడ్రా నుండి 223 సెక్యూరిటీ గార్డులను జిహెచ్ఎంసి పార్కుల కోసం జోనల్ వారిగా ఉపయోగించడానికి అనుమతి. 223 మందిని పార్క్‌లో సెక్యూరిటీగా సేవలు వినియోగించుకోవడానికి టెండర్లు పూర్తి చేయుటకు ఆమోదం. హెచ్ సిటీ ద్వారా పాటిగడ్డ ఆర్ఓబి 31 మీటర్లు వెడల్పు తో రైల్వే ట్రాక్ నుండి ఫైగా గార్డెన్ వరకు చేపట్టిన ఆర్ఓబి నెక్లెస్ రోడ్డు నుండి 17 మీటర్ల వెడల్పు తూర్పు వైపు గల 20 ఆస్తుల సేకరణ చేయుటకు కమిటీ ఆమోదం. ఆరాంఘర్ నుండి జూ పార్కు ఫ్లై ఓవర్ పాత ఊర చెరువు పై బాక్స్ డ్రెయిన్, పాత రోడ్డు క్రాస్ కన్వర్టింగ్ 250 లక్షల వ్యయంతో చేపట్టే బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి కమిటీ ఆమోదం. ఇలా మొత్తం 32అంశాలు, 7టేబుల్ ఐటెంలకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈసమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులతోపాటు జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సత్యనారాయణ వేణుగోపాల్, సుభద్ర, పంకజ, గీతా రాధిక, మంగతాయారు, జోనల్ కమిషనర్ లు ఆర్ హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి సిసిపి శ్రీనివాస్, సిఈలు భాస్కరరెడ్డి, సహదేవ్ రత్నాకర్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో జోరుగా ఈ సిగరెట్ల విక్రయాలు

### రూ.25 లక్షల విలువ చేసే సిగరెట్లు స్వాధీనం.. ముఠా సభ్యుల అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మత్తుకు కొందరు హైదరాబాదీలు బందీలుగా మారారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు పోలీసులు మాదకద్రవ్యాల విక్రయ, సరఫరాదారులపై నిఘా పటిష్టం చేసి కట్టడి చేస్తున్నా నిందితుల్లో మార్పు రావడం లేదు. పోలీసులకు పట్టుబడకుండా ఉండేందుకు సరికొత్త పద్దతుల్లో నగరానికి మత్తును అందించే పదార్థాలను దిగుమతి చేస్తున్నారు. గురువారం నగరంలో భారీగా ఈ సిగరెట్లతో పాటు విదేశీ సిగరెట్లు పట్టుబడ్డాయి. అంతరాష్ట్ర స్మగ్లర్ల నుంచి రూ. 25 లక్షల విలువ చేసే నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్నట్లు వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలి పారు. వివరాల్లోకి వెళ్తే.. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ సిగరెట్లను దుబాయి నుంచి అక్రమంగా తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తిం చారు. నిందితులు అబ్దుల్లా శెట్టి(ముంబై), మహమ్మద్ తజుద్దీన్(మెహిదీపట్నం), మహమ్మద్ షమీ(గోల్కొండ), మహమ్మద్ సోహైల్ ఖాన్(గోల్కొండ), ఖలీల్ అహ్మద్(బోరబండ), మయాంక్ బైస్(ఇండోర్)లను గురువారం అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ. 25 లక్షల విలువైన ప్లాటినం సెవెన్ కూల్ సిగరెట్లు 6800 ప్యాకెట్లు, ఎల్ఫ్‌బర్ ఈ సిగరెట్లు 360 ప్యాకెట్లు, స్కూటర్, ఆరు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు



పోలీసులకు పట్టుబడిన నిందితులు, స్వాధీనం చేసుకున్న ఈ సిగరెట్లు



పెట్రోలింగ్ బైక్‌లను ప్రారంభిస్తున్న హైదరాబాద్ సీపీ సి.వి.ఆనంద్

# కొత్తగా 100 మంది ట్రాఫిక్ మార్షల్స్

### కీలక కూడళ్లు, జంక్షన్ల వద్ద విధులు

### అధునాతన టెక్నాలజీ అమర్చిన 50 పెట్రోలింగ్ బైక్‌ల ప్రారంభం

### హైదరాబాద్ సీపీ సి.వి.ఆనంద్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రహదారులు మొదలుకొని అంతర్గత రోడ్ల వరకు ప్రతి నిత్యం వాహనాలతో కిక్కిరిసిపోతాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో అయితే రోడ్డెక్కడానికి కూడా వాహనదారులు జంకుతుంటారు. ఈ క్రమంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో నూతనంగా 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను విధుల్లోకి తీసుకున్నారు. అలాగే వివిధ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా అందించిన 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లను గురువారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ సీపీ సి.వి.ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను బలోపేతం చేయడానికి హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్‌సీ) కీలక చర్యలు చేపట్టింది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి, వాహ నాలు సులభంగా, వేగంగా వెళ్లేలా చేయడానికి ఈ 50 పెట్రోలింగ్ బైక్‌లు, 100 మంది మార్షల్‌లు సహాయపడతారు. ప్రతి పెట్రోలింగ్ బైక్‌కు (బజాజ్ అవెంజర్ 220 క్రూయిజ్) ట్రాఫిక్ నిర్వహణకు సహాయపడే అధునాతన ఉపకరణాలు అమర్చబడ్డాయి. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్లను నియమించాం. భవిష్యత్తులో జీహెచ్‌ఎంసీతో సహా ఇతర శాఖల్లో కూడా వారికి అవకాశాలు కల్పించనున్నారు. ట్రాఫిక్

# ఎట్టకేలకు కలిసికట్టుగా..

### వరద ముంపు ప్రాంతాలపై హైడ్రా, జిహెచ్‌ఎంసి ఫోకస్

### ఆయా ప్రాంతాల్లో పర్యటన.. పరిష్కార మార్గాలపై సుమాలోచనలు



మైత్రీవనం ప్రాతంలో పర్యటిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిహెచ్‌ఎంసి కమిషనర్ కర్ణన్, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** నగరంలోని వరద ముంపు ప్రాంతాలపై జిహెచ్‌ఎంసి-హైడ్రాలు ఫోకస్ పెట్టాయి. ఎక్కడెక్కడ వరద ముంపు ఉంది, ఎలాం టి చర్యలు తీసుకుంటే పరిష్కారం అవుతుందనే దానిపై ఉమ్మడిగా కార్యా చరణ సిద్ధం చేస్తున్నారు. ఇందుకు హైడ్రా, జిహెచ్‌ఎంసి అధికారులకు సంయుక్తంగా పర్యటలను చేస్తూ ఆయా ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఈనేపథ్యం లో గురువారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్,హైడ్రా కమిషనర్ ఎ వి రంగనాథ్ సంయుక్తంగా సాంకేతిక కన్సల్టెంట్ లతో కలసి అమీర్ పేట్, మైత్రి వనం ఏరియాల్లో పర్యటించారు. అక్కడ తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు. ఇప్పటికే పలు మార్లు జీహెచ్‌ఎంసీ, హైడ్రా వేర్వేరుగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. వరద ముంపు సమస్యలు ఉత్పన్నం కాకుండా చేపట్టాల్సి న



# 81 యేళ్ల వృద్ధుడిపై హనీట్రాప్

### 7లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** సైబర్ క్రిమినల్స్ రోజుకో ఎత్తుగడతో మోసాలకు పాల్పడుతూ అమాయకులను దోచుకుంటున్నారు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు. తాజాగా సైబర్ నేరగాళ్ల పంజాకు నగరానికి చెందిన ఓ వృద్ధుడు చిక్కాడు. అతడి నుంచి రూ.7.11లక్షలను కేటుగాళ్లు కాజేశారు. నగరంలోని అమీర్‌పేటకు చెందిన 81 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. వాట్సాప్ కాల్ ద్వారా హనీ ట్రాప్ చేసి అందిన కాడికి దోచుకున్నారు సైబర్ చీటర్స్. జూన్ మొదటి వారం నుంచి మాయ రాజ్‌పుత్ అనే మహిళ పేరుతో కాల్స్, మెసేజెస్ చేశారు స్కామర్స్. ఆయనతో చనువుగా మాట్లాడుతూ సొమ్మును తిరస్కరించారు. తర్వాత వైద్యం ఖర్చులు, ప్లాట్ రిజిస్ట్రేషన్, తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించడం కోసం అంటూ డబ్బులు లాగారు. బాధితుడిని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి రూ.7లక్షల 11 వేలు కాజేశారు. అంతటితో ఆగకుండా ఇంకా డబ్బులు అడగటంతో అనుమానం వచ్చిన వృద్ధుడు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పోలీసులకు సవాల్

### సహస్ర హత్య కేసులో వీడని మిస్టరీ

### ఏడు గంటలపాటు సహస్ర తల్లిదండ్రులను విచారణ

### ఎవరిపై అనుమానం లేదని స్పష్టీకరణ

### హంతకుడి క్లూ కోసం కొనసాగుతున్న దర్యాప్తు

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** కూకట్‌పల్లి సహస్ర(11) అనే బాలిక హత్య కేసులో మిస్టరీ ఇంకా వీడలేదు. గత నాలుగు రోజులుగా విచారణ జరుపుతున్నా చిక్కుముడి వీడని ఈ కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. సహస్రను చంపింది ఎవరు ?.. ఇందుకోసం హత్య చేసి ఉంటారు ?, నిందితుడు ఎక్కడ ?, వంటి ప్రశ్నలకు పోలీసులు సైతం సమాధానం దొరకడం లేదు.



ఈ కేసుకు సంబంధించి ఐదు టీమ్స్‌తో దర్యాప్తు ముమ్మరం చేశారు పోలీసులు. గురువారం సహస్ర తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కి పిలిచి విచారిస్తున్నారు పోలీసులు. సుమారు ఏడు గం టల పాటు సహస్ర పేరెంట్స్‌ను విచారించిన పోలీసులు వారి దగ్గర నుంచి కీలక వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్యామిలీ హిస్టరీ, ఎవరితోనైనా గొడవలు ఉన్నాయా, ఇంటి సమీపంలో అనుమానితులు, పాత కక్షలు, కుటుంబ కలహాలు, గొడవలు, ఎవరి పైనైనా అనుమానం ఉందా అనే కోణంలో పేరెంట్స్ నుండి వివరాల సేకరించారు పోలీసులు. అయితే.. తమకు ఎవరిపై అనుమానం లేదని.. ఎవరితో గొడవలు లేవని సహస్ర పేరెంట్స్ చెబుతుండటంతో ఈ కేసు మరింత క్లిష్టంగా మారింది. అంతే కాకుండా మూడో వ్యక్తి ప్రవేశించినట్లు ఎక్కడా కూడా క్లూ దొరకకపోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ క్రమంలో అంతుచిక్కని అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. ఇంట్లోకి ఎవరూ ప్రవేశించకపోతే.. సహస్రను చంపింది ఎవరు అన్నది మిగతా 3లో

# విద్యుత్ స్తంభాలు ఒరిగి పోతున్నాయ్

## ప్రమాదాలు జరగక ముందే మేల్కోండి

## తలసానికి చుట్టాల బస్తీ వాసుల ఏకరవు

**బేగంపేట ఆగస్టు 21, ప్రభాతవార్త :** ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన వివిధ శాఖల అధికారులతో కల్సి రాంగోపాల్‌పేట డివిజన్ చుట్టాల బస్తీలో పర్యటించారు. ముందుగా ఇటీవల నాలా వెంట ఉన్న గోడ కూలిన ప్రదేశాన్ని పరిశీలించారు. వెంటనే గోడ నిర్మాణం చేపట్టిలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. నాలాలో పూడిక తీత తొలగింపుకు కూడా చర్యలు చేపట్టాలన్నారు. బస్తీలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగి పోయాయని, శిధిల దశకు చేరుకున్నాయని తెలిపారు. విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నా యని స్థానికులు ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. స్థానిక వ్యాయామశాల వద్ద రోడ్డు సక్రమంగా లేకపోవడం వల్ల నీరు నిల్చిపోయి ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. డీసీ డాకు నాయక్, ఈఈ సుబ్రమణ్యం, వాటర్‌వర్క్స్ డీజీఎం ఆశీష్, ఎస్ ఎన్ డీపీ డీఈ సందీప్, ఎంటమాలజిస్ట్ శ్రీనివాసరెడ్డి, మాజీ కార్పోరేటర్ అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాసగౌడ్, నాయకులు కిషోర్, సతీష్, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే తలసానికి సమస్యలు వివరిస్తున్న బస్తీవాసులు



శిక్షణను ఇస్తున్న ఆర్పీలు

## ఉపాధ్యాయులకు ఉల్లాస్ శిక్షణ

**నార్సింగి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** గండిపేట మండల పరిధిలోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలు, బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తీర్ణత శాతం మరింత పెంచడం కోసం ఉల్లాస్ శిక్షణా తరగులు నిర్వహించారు. హైదర్షాకోట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గండిపేట మండల విద్యాధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ఆర్పీలు రాఘవేందర్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించ టానికి మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అనుసరించాల్సిన విధానాలను విశదీకరించారు. కార్పో రేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



డ్రెయినేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్

## శ్రీరామ్‌నగర్ కాలనీలో డ్రెయినేజీ కంపు

**అల్వాల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పట్ల అధికార యంత్రాంగం సకాలంలో స్పందించాల్సిన అవసరం ఉందని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీ వైష్ణవి దేవి ఆలయం వద్ద రోడ్డుపై పొంగుతున్న డ్రెయినేజీని ఆమె పరిశీలించారు. సంబంధిత సిబ్బంది పిలిచి తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ చారి, శేఖర్, ఇమ్రాన్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



యాగంలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

## వైభవంగా లక్ష్మీ సుదర్శన యాగం

**అల్వాల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేవుని అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో లక్ష్మి సుదర్శన యాగం రెండ రోజు కొనసాగింది. గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు యాగంలో పాలు పంచు కున్నారు. లోక కల్యాణం కోసం యాగంను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహక అధికారి మఠం వీరేశం తెలిపారు. శుక్ర వారం జరిగే పూర్ణాహుతితో యాగం ముగుస్తుందని పేర్కొన్నారు.



ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ ఛైర్మన్‌కు వినతి పత్రం అందచేస్తున్న తెలంగాణ మాల సంఘాల జెఎసి నేతలు

## మార్వాడీల దౌర్జన్యంపై చర్యలు తీసుకోవాలి

**ముషీరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మాలలపై దౌర్జన్యాలు చేస్తున్న మార్వాడీలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాల సంఘాల జెఎసి నాయకులు డాక్టర్ మందాల భాస్కర్, బేరా బాలకిషన్‌లు విజ్ఞప్తి చేశారు. గురువారం వారు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ మోడా మార్కెట్ సమీపంలో ఉన్న ఎస్కే జ్యూవెలరీ వద్ద సాయి కుమార్ అనే వ్యక్తిపై అకారణంగా దాడిచేసి, కులం పేరుతో దూషించి, దౌర్జన్యాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒకపక్క ఎస్సీ వర్గీకరణ చేసి, రోస్టర్ విధానం ద్వారా మాలలకు ఉద్యోగాలు రాకుండా అన్యాయం చేస్తూ ఉంటే మరోవైపు హైదరాబాద్ నగరంలో మాలలను టార్గెట్ చేసి, మార్వాడీలతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే మాలలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, లేనిపక్షం హైదరాబాద్ బంద్‌కు పిలుపు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు డాక్టర్ వీరస్వామి, కొప్పుల అర్జున్, గోపి, సత్యనారాయణ, అరుణ్, కార్తీక్ పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలకే పూజించాలి

**ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేపట్టారు. ప్రతి ఒక్కరు జూట్ బ్యాగులనే వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, న్యూ భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కడిగె శేఖర్, గడ్డం పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గజల్స్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

## ఆరు గజల్స్ పుస్తకాల ఆవిష్కరణ

**రవీంద్రభారతి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** రవీంద్రభారతిలో గజల్ శిరోమణి ఆర్.వి.ఎస్.ఎస్.శ్రీనివాస్ నిర్వహిస్తున్న గజల్స్ సాహితీ వైద్యం వాట్సప్ సమూహం కార్యక్రమంలో ఆయనకు ఆ అవార్డును అందించి అభినందించారు. ఈ సందర్భంగా 30మంది కవులు, కవయిత్రులు వ్రాసిన గజళ్ళ సంకలనం భావలహరితోపాటు శిరీష-వెన్నెల సిరులు; డా. శ్రీదేవి దరహాసచంద్రికలు; ఆర్వి ఎస్ఎస్.శ్రీనివాస్ రాగవిలాసం; వసంత వసంతవల్లరి; సి.హేమలత మంచుపూలు గజళ్ల పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. ముఖ్యఅతిథి డా. పోతగాని సత్యనారాయణ, డా. రమాదేవి, ఏసిపి ట్రాఫిక్ వరికె నాగభూషణం, కిరణ్మయి, కృష్ణవిరజ, ఉమా దేవి, స్వప్నకృష్ణ, వివివి.శర్మలు మాట్లాడారు. కవితా సమ్మేళనం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది.



సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల

## డ్రెయినేజీ నీళ్లు ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించాలి

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ కాలనీలో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తంచేశారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం కాలనీలో పర్యటించిన సందర్భంగా ఆయనకు స్థానిక సమస్యలను వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ ప్రగతి నగర్ నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా జరుగుతున్న పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని తెలిపారు.



పంపిణీ చేస్తున్న టిఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలు

## బసవతారకం ఆసుపత్రిలో ఆహార ప్యాకెట్ల పంపిణీ

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురువారం నగరంలోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలోని రోగులకు వారి బంధువులకు ఆహారాన్ని పంపిణీ చేశారు. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా క్యాన్సర్ వ్యాధి బాధితులకు 250 కుటుంబాలకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. ఇందులో పలువురు విద్యార్థి నాయకులు జోగు కిరణ్, కట్ట శ్రీనివాస్, వై. రాజు, ఏ. దుర్గ ప్రసాద్, మణికంఠ, కే. వెంకట్, బబ్లు, భరత్, లోకేష్, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.



కూకట్పల్లి నల్లచెరువును పరిశీలించిస్తున్న కమిషనర్ రంగనాథన్

## శివారు ప్రాంతాల్లో చెరువుల సుందరీకరణ వేగవంతం

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 21, ప్రభాతవార్త :** నగర శివారు ప్రాంతాలలో చెరువుల సుందరీకరణలో భాగంగా హైడ్రా కమిషనర్ రంగనాథన్ గురువారం కూకట్పల్లిలోని నల్లచెరువును సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షి ంచారు. నల్లచెరువు సుందరికరణ సమయంలో తమపై వచ్చిన విమర్శలను తట్టుకొని చెరువును మరింత సుందరంగా అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు రంగనాథన్ స్పష్టం చేశారు. స్థానికంగా జరుగుతున్న నల్లచెరువు అభివృద్ధి కారణంగా దాదాపు చెరువు స్థలం పది ఎకరాల విస్తీర్ణం వరకు పెరిగిందని తెలియచేశారు. ఈ కారణంగా నీటి విలువ సామర్థం పెరిగి వరదల ముప్పు తగ్గి ఆస్కారం ఉందని చెప్పారు. చెరువు అభివృద్ధి చేసే క్రమంలో పరిసర ప్రాంతాల డ్రైనేజీ నీరు చెరువులో కలవకుండా చర్యలు తీసుకున్నట్లు రంగనాథన్ తెలియజేశారు.

## సీసీ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలి

**బేగంపేట ఆగస్టు 21,ప్రభాతవార్త :** బేగంపేట డివిజన్ పరిధిలోని మాతాజీ నగర్ సీసీ రోడ్డు నిర్మాణాన్ని వీలైనంత వేగంగా పూర్తి చేయాలని బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి అధికారులను ఆదేశించారు. గురువారం బేగంపేట డివిజన్ మాతాజీ నగర్ లో జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులతో కల్సి కార్పోరేటర్ పర్యటించారు. స్థానికంగా డ్రైనేజీ పొంగి పొర్లుతుండటం పట్ల అధికారుల తీరుపై కార్పోరేటర్ అసహనం వ్యక్తం చేసారు. ఇప్పుడు ఉన్న జనాభాకు పైప్‌లైన్ల సామర్థ్యం సరిపోకపోవడంతోనే తరచూ డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని, పాత పైప్ లైన్ స్థానంలో ఎక్కువ సామర్థ్యం కలిగిన పైప్‌లైన్ల నిర్మాణం చేయాలని స్థానికులు కార్పోరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని వాటర్‌వర్క్స్ అధికారులకు సూచించారు. అధిక సామర్థ్యం కలిగిన పైప్‌లైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. అలాగే మాతాజీ నగర్ ప్రధాన రోడ్డులో రూ 27లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మరింత చురుగ్గా చేయలన్నారు.రోడ్డుకు ఒక వైపు నిర్మాణం చేసి మరో వైపు వదిలి వేయడంతో వర్షపు నీరు నిల్చి పోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, స్థానికులు ఫిర్యాదు చేయడంతో కార్పోరేటర్ రోడ్డు పరిస్థితిని అధికారులతో కల్సి పర్యటించి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ వెంట జీహెచ్ఎంసీ వాటర్‌వర్క్స్ శాఖ అధికారులతో పాటు బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి, నరేష్, మాతాజీనగర్ వాసులు గంగారాం, కార్తీక్,శైలు, మూర్తి, శ్రీను,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి

## పర్యావరణ పరిరక్షణకు తోడ్పండి

**నిజాంపేట్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించే మొక్కలను నాటి వాటిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నిజాంపేట నివాస్ జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య అన్నారు. నిజాంపేట నగరపాలక సంస్థ చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం జర్నలిస్ట్ కాలనీలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. కాలనీవాసులకు వివిధ రకాల పూలు, పండ్లతో పాటు పలు జాతుల మొక్కలను పంపిణీ చేశారు. నివాసితులు ఎంతో ఉత్సాహంగా మొక్కలు తీసుకునేందుకు ముందుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న గాంధీనగర్ ఏసిపి యాదగిరి

## ఉత్సవ నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించకండి

### గాంధీనగర్ ఏసిపి యాదగిరి

**ముషీరాబాద్, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:** రానున్న వినాయకచవితి, మిలాద్ ఉన్ నబి పండుగలను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని గాంధీనగర్ సబ్‌డివిజన్ ఏసీపీ యాదగిరి సూచించారు. గురువారం గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వినాయక మండప నిర్వాహకులతో ముదిరాజ్ భవన్‌లో సమావేశం ఏర్పాటుచేసి, పలు సూచనలు చేశారు. మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మండప నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటుచేసుకోవాలని, రాత్రి సమయంలో మండపాలలో తప్పకుండా నిర్వాహకులు ఉండాలని సూచించారు. నిమజ్జనానికి వెళ్లే సమయంలో విద్యుత్ వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డీజేలకు, బాణా సంచాకు అనుమతి లేదని స్పష్టం చేశారు. వినాయకచవితి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని, అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నగర పోలీస్ కమీషనర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం నిబంధనలు పాటిస్తూ పండుగలను ఐకమత్యంతో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గాంధీనగర్ సీఐ ఎన్.బోస్ కిరణ్, డీఐ వెంకటేష్ ఎస్.ఐలు, ఇతర సిబ్బందితో పాటు మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

## రత్నా నగర్ సమస్యల పరిష్కారానికి కృషి

**హైదరాబాద్, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:** అంబర్‌పేట్ నియోజకవర్గం, రత్నానగర్‌లో సమస్యలు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపడతామని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్పష్టం చేశారు. గురువారం రత్నానగర్‌లో పర్యటించి, అక్కడ సమస్యలను స్థానికులఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రత్నా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబి.కిషోర్, కార్యవర్గ సభ్యులు రాముయాదవ్, పింజరి నర్సింగరావు, తండు వీరయ్యగౌడ్, పాదం వెంకటేస్, లాలయ్యగౌడ్, ఎం.సతీష్, చంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

## నిజాంపేటలో ఐదురోజులకోసారి తాగు నీళ్లు!

### తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సిపిఎం డిమండ్

**నిజాంపేట్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతినగర్, నిజాంపేట్, బాచుపల్లి రెవెన్యూ డివిజన్స్‌లో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించి గురువారం కమిషనర్‌కి సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బి వెంకటరామయ్య కమిషనర్‌కి కార్పొరేషన్ పరిధిలోని సమస్యలను వివరించటం జరిగింది. ముఖ్యంగా ప్రగతి నగర్ మూడో డివిజన్ పరిధిలో మంచినీరు సరఫరా ఐదు రోజులకు ఒకసారి వస్తున్నందు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రగతి నగర్‌లో బస్సు షెల్టర్ల సమస్య తీవ్రంగా ఉందని మహిళలు పిల్లలు సామాన్య ప్రజానీకం బస్సుల కొరకు వర్షంలో తడుస్తూ నిలబడి అనారోగ్యం పాలవుతున్నారన్నారు. తక్షణమే బస్సు షెల్టర్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాచుపల్లి మండల నాయకులు సంతోష్, ఏం. చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, స్థానిక సిపిఎం నాయకులు ఎన్ బాలాపీరు, వెంకటేశ్వరరావు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికులను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

## చేనేత కార్మికులకు ఘన సన్మానం

**అత్తాపూర్ ఆగస్టు21,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆదర్శ కాలనీలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదర్శ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పున్న కృష్ణయ్య అధ్యక్షతన 30 మంది చేనేత కార్మికులకు అధ్యక్షులు పున్న కృష్ణయ్య తెలంగాణ పద్మ శాలి ప్రతినిధులకు, అతిధులకు ఘనంగా శాలువాతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ మాట్లాడుతూ... చేనేత కార్మికులు ఎన్నో కష్టాలు పడుతూ తమ జీవితాన్ని గడుపుతున్నారు. వారికి సరైన న్యాయం జరగేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ పద్మశాలి ప్రతినిధి ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎంతో కష్టపడి సమాజానికి సేవ చేస్తున్నారు. వారి శ్రమకు సరైన గుర్తింపు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల శంకర్ , జనరల్ సెక్రెటరీ కార్యాలయం వడిచెర్ల మారుతి, జాయింట్ సెక్రెటరీ జోగి సూర్య ప్రకాష్ , సెక్రెటరీలు ధ్రువ కుమార్, శ్రీనివాస్, పద్మ శాలి ప్రతినిధులు మసున వెంకటేష్,గంజి వెంకటేష్, దొంత రాజు, బొల్ల నరేందర్, కొంపల్లి జగదీష్, మునిగాపాటి వెంకటేష్ శిరిసిల్ల నారాయణ, యేదిరే వెంకటేష్, ఏర్వ కుమారస్వామి,దస బాలరాజ్, సంగ్గి శెట్టి లక్ష్మణ్, మహేష్ అదేట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మసున వెంకటేష్,గంజి వెంకటేష్, దొంత రాజు, బొల్ల నరేందర్, కొంపల్లి జగదీష్, మునిగాపాటి వెంకటేష్ శిరిసిల్ల నారాయణ, యేదిరే వెంకటేష్, ఏర్వ కుమారస్వామి, దస బాలరాజ్, సంగ్గి శెట్టి లక్ష్మణ్, మహేష్ అదేట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వీనులవిందుగా గాత్ర సంగీత కచేరి

**నాంపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శ్రీ అన్నమాచార్య ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాల ఆధ్వర్యంలో పండిట్ విష్ణునారాయణ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కళార్చన సంగీత కార్యక్రమం సభికులను రంజింపజేసింది. ప్రిన్సిపాల్ కె.వరలక్ష్మి జ్యోతి ప్రకాసనంచేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా టి.చింతామణి శిష్యబృందం హిందుస్థానీ సంగీత కచేరి నవరస భరితంగా తన్మయుల్ని చేసింది. కళాకారులను ఘనంగా సత్కరించారు.

## 1034 పిల్లర్ ఏరియాకు ట్రాఫిక్ పిఎస్ తరలింపు

**సంజీవరెడ్డినగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ఎస్.ఆర్.నగర్‌లోని ట్రాఫిక్ పీఎస్ వేరే ప్రాంతానికి మార్చినట్లు సిఐ శ్రీనివాస్ రెడ్డిలు పేర్కొన్నారు. నూతన కార్యాలయం మెట్రో పిల్లర్ నంబర్ ఏ 1034కి ఎదురుగా ఉన్న ఏరియాకి షిఫ్ట్ చేశారు. ప్రజలు గమనించాలని పోలీసులు సూచించారు. ఇక నుంచి నూతన కార్యాలయంలో అందుబాటులో ఉంటానని సిఐ పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు, ఫిర్యాదుల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నేతలు యాదగిరి, బాగయ్య తదితరులు

## టియుజెఎసి ధర్నాను విజయవంతం చేయాలి

**అడ్డగుట్ట, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని టీయుజేఏసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి,ప్రొఫెసర్ బాగయ్యలు తెలిపారు. వచ్చే నెల 12న ఇందిరా పార్కు వద్ద జరిగే టీయుజేఏసి మహా ధర్నా పోస్టర్‌ను గురువారం తుకారాంగేట్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయుజేఏసి నాయకులు గుండా యాదగిరి, మోత్కురి మల్లేశం, బాబన్న, డి.యాదగిరి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**కంటోన్మెంట్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలంగాణలో పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం పికెట్‌లోని తన కార్యాలయంలో 31 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లల తల్లిదండ్రులకు భారం పడకుండా ప్రభుత్వం వారి వివాహాలకు 1 లక్ష 116 ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ తహశీల్దార్ పాండు నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో మార్ట్‌గేజ్ విధానాన్ని రద్దు చేయాలి

**కంటోన్మెంట్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మార్ట్‌గేజ్ విధానంతో కంటోన్మెంట్ ప్రజలు ఇళ్లు నిర్మించుకోవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ ఆరోపించారు. గురువారం పికెట్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో భవన నిర్మాణ దారులకు కఠినమైన చట్టాలను తీసుకు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బోర్డు నియమ నిబంధనలతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.100 గజాల్లో ఇల్లు కట్టుకోవాలన్న 10 శాతం ముడుపులు చెల్లించాల్సి వస్తోందన్నారు.

## స్థానిక సమరానికి డిబిపి సిద్ధం

### జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

**సైఫాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అభ్యర్థులను ఎన్నికల భరీలోకి దించుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసి, పంచాయితీ, మున్సిపల్, మున్సిపల్ కార్పోరేషన్‌లలో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపైన అధికార, ప్రతిపక్షాలు సక్రమంగా స్పందించడం లేదన్నారు. కేవలం ఆదిపత్య రాజకీయం చేస్తూ విలువైన సమాయాన్ని, డబ్బును వృధా చేస్తున్నారని గురువారం నాడిక్కడ మీడియా సమావేశంలో ఆయన ఆరోపించారు.

## ఉత్తమ సేవలే లక్ష్యంగా పనిచేయాలి

**సైఫాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ఉద్యోగులు వినియోగదారులకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెని తెలంగాణ డిజిఎం సతీష్, ఆర్ఎంలు గీతారావు, త్రిపాల్ చెప్పారు. ఇప్పటికే మన సంస్థ వినియోగదారులకు ఉద్యోగుల విశేషమైన సేవలు అందించడం వల్ల పేరు ప్రఖ్యాతలను గడించిదని వారు తెలిపారు. గత 38 సంవత్సరాలుగా కంపెనీలో పనిచేస్తూ వినియోగదారులకు సేవలు అందించిన సి.శంకర్ పదవి విరమణ అభినందన కార్యక్రమం గురువారం బషీర్‌బాగ్‌లోని కంపెనీలో జరిగింది.



మాట్లాడుతున్న టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ నేత సాయిబాబా

## కాంగ్రెస్ మొదటి నుంచి బిసిలకు వ్యతిరేకమే

**ముషీరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ బీసీలకు వ్యతిరేకమేనని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. గురువారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాటలకు, చేతలకు పొంతన ఉండదని, ప్రాధాన్యత ఉన్న పదవులను అగ్రవర్ణాలకు, ప్రాధాన్యత లేని పదవులను బలహీన వర్గాలకు కట్టపెడుతూ బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామంటూ బూటకపు మాటలు మాట్లాడతారని విమర్శించారు. సమావేశంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా

**జీడిమెట్ల, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలపై గురువారం రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. ఆక్రమ నిర్మాణాలు నేలమట్టం చేశారు. దేవేందర్ నగర్ లోని సర్వే నెంబర్ 307 గాలిపోచమ్మ బస్తీలో వెలసిన సుమారు 15 అక్రమ నిర్మాణంను జెసిబిలతో రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో కూల్చివేశారు.



కూల్చివేస్తున్న దృశ్యం

## బంగారు మైసమ్మ, నల్ల పోచమ్మ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో ప్రమాణస్వీకారం చేపిస్తున్న మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శులు పోగుల వీరారెడ్డి, దేవరకొండ వీరాచారి తదితరులు

**బోడుప్పల్ ఆగస్టు 21 ప్రభాతవార్త ;**
బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ లోని శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ నల్ల పోచమ్మ మరియు శ్రీ సీతారామాంజనేయ స్వామి వార్ల దేవస్థానానికి నూతన కమిటీ చైర్మన్ గా బొబ్బల లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులుగా ప్రమాణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ నూతన కార్యవర్గం చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మకు రమేష్, పులకండ్ల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దేవరకొండ వీరాచారి, పోగుల వీరారెడ్డి, కార్యదర్శులు మైసగళ్ల కుమార్, ఎర్రగుంట్ల సత్యమూర్తి యాదవ్, దానగళ్ల బలరాం, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జడిగె మహేందర్ యాదవ్, కోశాధికారి పొద్దుటూరు నర్సింగ్ రావు, ఉప కోశాధికారి పులకండ్ల చంద్రారెడ్డి, సింగిరెడ్డి పద్మారెడ్డి నియమించారు.

## వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**మల్కాజిగిరి ఆగస్టు21,ప్రభాతవార్త :**
వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో లెక్కించగా 4,,33,070( నాలుగు లక్షల ముప్పై మూడు వేల డెబ్బై రూపాయలు మాత్రమే) 78 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి, ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, హేమంత్ కుమార్, వి. రవీంద్ర రెడ్డి, వి ఆగొండ చారి, సురేష్ కుమార్ సింగ్, యం శ్రీకాంత్, కె సంజయ్ కుమార్, వి సురేష్ కుమార్ సింగ్, రత్నాకర్ రావ్, భక్తులు గాంధీ సూర్యకుమారి, రత్నమాల, రత్న మాణిక్యం, ఉపాధ్యాయుల లక్ష్మీ నరసింహ చేనులు, కొండ లలిత, దశిక గాయత్రి, అనురాధ, కె వి ఎస్ ప్రసాద్ సుబ్బారావ్, జి డి సంపత్, నాగరాజ్, కె నాగేశ్వర రావు, గిరీష్ పద్మావతి, మహాలక్ష్మీ, పద్మజ రాణి, తదితర భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పై ఆసక్తిని పెంపొందించుకోవాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మీ




స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీ, కొత్త కాపు అరుణ రవిందర్ రెడ్డి తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన 69 వ ఇంటర్ జోనల్ స్పోర్ట్ మీట్ కార్యక్రమం మూసారంబాగ్ స్వామి వివేకానంద సెంటినరీ హైస్కూల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్య లక్ష్మీ, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని లేకపోతే పెరిగే పిల్లలకు ఇతర వ్యాపకాలు వ్యసనం గా మారుతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ దీ.సుకన్య, సైదాబాద్ 1 డిప్యూటీ ఐఓఎస్ జి.వరప్రసాద్ రెడ్డి, సైదాబాద్ 2 డిప్యూటీ ఐఓఎస్ టి వెంకట్ రెడ్డి, శ్రీదేవి ప్రధానోపాధ్యాయులు శివ కుమార్, ఓం హరి కృష్ణ మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌత్ ఈస్ట్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో కో ఆర్డినేషన్ మీటింగ్




సమావేశంలో పాల్గొన్న డిసిపి చైతన్యకుమార్

**సైదాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాబోయే వినాయక చవితి, మిలాదునబి పండుగలను పురస్కరించుకుని సౌత్ ఈస్ట్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అన్ని ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులతో కో ఆర్డినేషన్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి చైతన్యకుమార్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. వినాయక చవితి, మిలాదునబి పండుగలు శాంతియుతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జరుగడంలో అన్ని ప్రభుత్వ విభాగాల సిబ్బంది పోలీసులతో సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డిసిపి శ్రీకాంత్, ఎసిపిలు సోమ వెంకటరెడ్డి, సుబ్బరామిరెడ్డి, జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటి కమీషనర్ అలి, జలమండలి డిజిఎం హస్మత్ అలి, ఏఎంహెచ్ఓ రుద్ర శ్రీనివాస్‌తో పాటు సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



ఉప్పల్ గణేష్ నగర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా ఊరేగింపు నిర్వహించిన భక్తులు దృశ్యం.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని మలక్ పేట నల్గొండ చౌరస్తాలో సిమ్లా గార్డెన్స్ లో గణేష్ మండప నిర్వహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలను ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలను తప్పక పాటించాలని పేర్కొన్నారు. మండపాలను ఏర్పాటు చేసుకోవడం కోసం నిర్వాహకులు పోలీసుల వద్ద నుంచి అనుమతులు తీసుకోవాలని కోరారు. మండపాల వద్ద నీటి డ్రంలను ఏర్పాటు చేసుకోవాలని, లౌడ్ స్పీకర్ల వినియోగంపై సమయపాలన పాటించాలన్నారు. విగ్రహాల ప్రతిష్టాపనలు, లైటింగ్, ఊరేగింపులు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మండపాలను అంతే ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు ఉత్సవ కమిటీ సభ్యులు, ఎస్ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గణేష్ మండపాన్ని పరిశీలిస్తున్న ఇన్స్ పెక్టర్ రవి కుమార్, తదితరులు

### గణేష్ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఆదిభట్ల ఇన్‌స్పెక్టర్ రవికుమార్

**తుర్కయంజాల్ ఆగస్టు 21, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆదిభట్ల ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ సూరజ్ నగర్ కాలనీలో రోడ్డు మధ్యలో విద్యుత్ హై టెన్షన్ వైర్ల దగ్గరికి ఆనుకొని మండపం ఏర్పాటు చేయడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు విద్యుత్ తీగలు, టెలిఫోన్ తీగలు, లేదా ఇతర కేబుల్స్ కు తాగకుండా జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం మండపం సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని. ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చు. మండపం ఏర్పాటు చేసే స్థలాన్ని ముందుగా పరిశీలించండి విద్యుత్ తీగలు లేదా కేబుల్ ఉన్న ప్రాంతాలకు దూరంగా మండపం నిర్మించండి అవసరమైతే విద్యుత్ శాఖ అధికారుల సహాయం తీసుకోండి మండపంలో ఉపయోగించే లైటింగ్ మరియు డెకరేషన్ కోసం ఏర్పాటుచేసిన డెకరేషన్ బట్టలను విద్యుత్ తీగలకు దూరంగా పెట్టవలెను షార్ట్ సర్క్యూట్స్ లేకుండా చూసుకోవాలని వారు తెలియజేశారు యువకులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శోభయాత్రను కూడా విజయవంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, బాలరాజ్, ధనరాజ్, ఆదిభట్ల ఎస్సై, నోయల్ రాజ్, విద్యుత్ ఏఈ, డి ఈ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి : చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి

**మలక్ పేట ,ఆగస్టు 21, ప్రభాతవార్త:**
విద్యార్థులు పాఠ్యాంశాలను చదవడంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించుకోవాలని నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్. రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ముసారాంబాగ్ లోని నోబుల్ డిగ్రీ కళాశాలలో ఏఐ, సాఫ్ట్ స్కిల్స్ పై 12 రోజులు పాటు నిర్వహించిన శిక్షణ తరగతులలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు విద్యాసంస్థల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న విభాగంలో చక్కటి ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని తద్వారా మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. తమ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు జాబ్ మేళాలు నిర్వహించి వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించడంలో కమ్యూనికేషన్స్ స్కిల్స్ ,సాఫ్ట్ స్కిల్స్ పై మంచి పట్టు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ,సాఫ్ట్ స్కిల్స్ పై ఇన్ఫోసిస్ సంస్థ, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ల చక్కటి శిక్షణ ఇవ్వడం అభినందనీయమని



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు

పేర్కొన్నారు. సంస్థల్లో పని చేస్తున్న సహ ఉద్యోగులతో మంచి సంబంధాలు పెంపొందించుకోవడానికి, సంస్థ అభివృద్ధికి కమ్యూనికేషన్స్ స్కిల్స్ , సాఫ్ట్ స్కిల్స్ ఎంతో దోహదపడుతాయని వివరించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పార్థసారథి విటల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా చేసుకోవాలి : కమిషనర్ రాజు

**ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్‌లో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా చేసుకోవాలని ఉప్పల్ డిప్యూటి కమిషనర్ జి.రాజు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో మండప నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉప్పల్ డిప్యూటీ కమీషనర్ జి. రాజు, ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. భాస్కర్, ఇన్స్పెక్టర్ నాగరాజు, ఈ. ఈ. హరిలాల్, ఉప్పల్ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సౌశీల్యారాణి, విద్యుత్ శాఖ ఏ డి ఈ రవీందర్, రంజిత్, హెచ్ ఎం డబ్ల్యూ యస్, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు, అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని, ఉత్సవాల సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సిఐ కె. భాస్కర్ మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల



గణేష్ మండప నిర్వహకుల సమావేశంలో ప్రసంగిస్తున్న డిసి రాజు, సిఐ భాస్కర్, ట్రాఫిక్ సిఐ నాగరాజు తదితరులు

వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గణేష్ ఉత్సవ కమిటి ప్రతినిధులు మాట్లాడుతూ గణేష్ మండపాల దగ్గర చెట్ల కొమ్మలు తీయమని, త్రాగు నీటి సరఫరా, విగ్రహాలు వచ్చే దారిలో గుంతలు పూడ్చమని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధుల ఫిర్యాదులను అనుసరించి అధికారులు తగిన చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వినాయక ఉత్సవ సమితి ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సేవా భావం పెంపొందిస్తున్నాం: గుమ్మకొండ విఠల్‌రెడ్డి



విద్యార్థులు విరాళంగా అందజేసిన బియ్యం, కందిపప్పును మాతృదేవోభవ అనాథాశ్రమానికి అందజేసిన నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగసు 21 ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించడానికి కృషి చేస్తున్నామని నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి స్పష్టం చేశారు. బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మీర్‌పేట్ బ్రాంచి నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఛారిటీ డే పేరిట గురువారం నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథాశ్రమంలో మూడు క్వింటాళ్ళ బియ్యం, 30 కిలోల కందిపప్పును విరాళంగా అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన విఠల్‌రెడ్డి విద్యార్థులు విరాళంగా అందజేసిన బియ్యం, కందిపప్పుకు తోడు మరిన్ని సరుకును యాజమాన్యం తరపున కలిపి ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులకు దయాగుణం, సేవాభావం అలవర్చాల్సిన అవసరం ఉందన్నారు. దీని వల్ల విద్యార్థులు భవిష్యత్తులో సామాజిక స్పృహ కలిగిన మంచి పౌరులుగా తయారవుతారని ఆయన తెలిపారు. నాగార్జున విద్యా సంస్థల్లో చదివే పిల్లలందరికీ తాము వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్, ఇంఛార్జిలు కనకదుర్గ, రాధిక, సంధ్య, ప్రశాంతి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నాగమణి



నూతన కమిషనర్ నాగమణికి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ సంరెడ్డి నాగేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగసు 21 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్‌గా ఎ.నాగమణి బాధ్యతలు చేపట్టారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కమీషనర్‌గా పని చేస్తూ అక్కడి నుండి బదిలీపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ అండ్ డైరెక్టర్ (సిడిఎంఎ) కార్యాలయానికి అటాచ్ అయ్యి పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఆమెను మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కొత్త కమీషనర్‌గా నియమించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పురపాలక శాఖ శాఖ కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ మరియు డైరెక్టర్ టికె శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆమె గురువారం మీర్‌పేట్‌కు వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. గత జూన్ 30వ తేదీన మీర్‌పేట్ కమీషనర్‌గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన సమయంలో ఇంఛార్జి కమీషనర్‌గా నియమితులైన తుక్కుగూడ మున్సిపాలిటీ కమీషనర్ వాణిరెడ్డి నూతన కమీషనర్ నాగమణికి ఛార్జి ఇచ్చి రిలీవ్ అయ్యారు. కాగా నూతన కమీషనర్‌గా వచ్చిన నాగమణికి కార్పొరేషన్ కార్యాలయం తరపున అసిస్టెంట్ కమీషనర్ సంరెడ్డి నాగేందర్‌రెడ్డి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 34వ డివిజన్ పరిధిలోనున్న లెనిన్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న చెవ్వ శ్రవణ్‌కుమార్

## యువతతో బిఆర్ఎస్ బలోపేతం... ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**నేరెడ్ మెట్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**
మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమం జరిగింది. నేరేడ్మెట్ జేజే నగర్‌కు చెందిన సాయి విజయ్, మధు రాకేష్, ప్రవీణ్ కుమార్, సన్నీ, నాని, కిట్టు తదితర యువకులు ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)లో చేరారు. పార్టీలో చేరిన యువకులను ఎమ్మెల్యే స్వయంగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -మల్కాజిగిరి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిఆర్ఎస్ నాయకులు, పార్టీ కృషి చేస్తోంది. పార్టీలోకి అడుగుపెట్టిన యువత అభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సర్వే నరేష్, నవీన్ రాజు, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, విక్రమ్ గౌడ్, రమేష్, రాజు, అరవింద్ పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఐ కాలనీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో ఎఫ్‌సిఐ కాలనీ ప్రతినిధులు.

**వనస్థలిపురం. ఆగస్టు.21.ప్రభాతవార్త :**
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్.సి.ఐ. కాలనీ మెయిన్ రోడ్డులో వర్షపునీరు భారీ ఎత్తున్న నిలబడి పూర్తిగా జలమయమైన సందర్భంగా రోడ్డుపై వెళ్లే వారు తీవ్ర ఇక్కట్లకు గురికావడం జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఈ విషయాన్ని ఎఫ్.సి.ఐ.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వెంటనే నీరు నిలిచినా ప్రదేశాన్ని సందర్శించి చర్యలు తీసుకోని ప్రజలకి ఇబ్బందులు కలగాకుండా చూడాలని అదేశింశారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బి.అర్.ఎస్.పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ మరియు కాలనీ అధ్యక్షులు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, రాజు యాదవ్, కృష్ణరావు, రాజేశ్వర్ రావు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధితో పేదలకు లబ్ది : జితేందర్



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్

**సైదాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ది చేకూరుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన ఉల్లోజు సంపత్ కుమార్ గొంతు సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకున్నారు. అనంతరం సికింద్రాబాద్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి శ్యామల రమణిని కలిసి తమ ఆర్థిక పరిస్థితిని వివరించి సహాయం చేయాలని కోరడంతో వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. ఈ క్రమంలో సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా సంపత్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని, నాణ్యమైన, అధునాతన వైద్య సేవలు పొందడానికి సిఎం సహాయ నిధి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి శ్యాం సుందర్, శ్యామల, రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే బలాల



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల,చిత్రంలో కార్పొరేటర్ సలాం షాహిద్ ,డాక్టర్ బ్రిజ్ ఉన్నిసా తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చంచల్ గూడా లోని డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బలాల ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలల మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వివరించారు. వైద్య శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించడంతోపాటు ప్రజలకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 28న శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో బహిరంగ వేలం

**ఎల్‌బినగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లోని శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో టెంట్ హౌజ్, పూజా స్టోర్ నిర్వాహణకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవాలయం చైర్మన్ కె.సురేంద్ర కుమార్, కార్యనిర్వాహణాధికారి దేవరశెట్టి ప్రవీణ్ కుమార్‌లు తెలిపారు. టెంట్ హౌజ్ సామాగ్రి సరఫరా, కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి విక్రయించుకునే హక్కు కోసం ఈ నెల 28వ తేది గురువారంనదేవాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తిగల వారు వేలం పాటలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు లోబడి వేలంపాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## స్వంత నిధులతో కమ్యూనిటీ హాలును నిర్మించుకోవడం అభినందనీయం: ఎమ్మెల్యే



కమ్యూనిటీ హాలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి.

**హయత్ నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
కాలనీ వాసులంతా కలిసి స్వంత నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మించు కోవడం అభినంద నీయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ 23వ వార్డు పరిధి లోని రామకృష్ణాపురం కాలనీలో కాలనీ వాసులు స్వంత నిధులు 23 లక్షల రూపాయలు సమకూర్చి కమ్యూనిటీ హాల్, గణేష్ మండపాలను నిర్మించు కున్నారు. గురువారం ఎమ్మెల్యే వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను కేటాయిస్తు న్నట్లు తెలిపారు. కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఇతర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు తమ వంతుగా స్వంత నిధులతో అవసరమైన అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సిద్ధేంకి క్రిష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున్, కమిటి సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శ



రామంతాపూర్‌లో మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా రథయాత్రలో మృతి చెందిన ఐదుగురు కుటుంబ సభ్యులను పలువురు పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలతోపాటు గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మృతులకు రూ.కోటి రూపాయల నగదు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్ చేశారు బాధితులకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు. మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ గార్ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, సర్వబాబుయాదవ్, సోమిరెడ్డి, జహంగీర్ పాల్గొన్నారు.

## హౌస్ కీపింగ్ కార్మికురాలికి విరిగిన చేయి

**మల్కాజిగిరి ఆగస్టు21,ప్రభాతవార్త :**
ఎంటమాలజీ విభాగం సిబ్బంది నిర్లక్ష్యం వల్ల సర్కిల్‌లో హౌస్ కీపింగ్‌లో పని చేస్తున్న పద్మ జారిపడ్డంతో చేయి విరిగింది. దోమల నివారణ కోసం ఫాగింగ్ చేశారు. ఫాగింగ్ చేసే క్రమంలో డిజిల్ లీకైంది. ఆ డిజిల్ ను తూడ్చకుండా అక్కడే వదలి వేయడంతో ఉదయం వేళల్లో వచ్చి కార్యాలయం ఊడ్చేందుకు వచ్చింది. తాను మొదటి అంతస్తు ఎక్కి ఊడ్చేందుకు వెళ్తుండగా డిజిల్ చూసుకోకుండా నడవడంతో కాలు జారి పడింది. దీంతో కుడి చేయి విరిగింది. పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుత్రికి వెళ్లగా విరిగిన చోట సర్జరీ చేయాల్సి ఉంటుందని, ఇక్కడ అవకాశం లేదని డాక్టర్లు తెలిపారు. దీంతో ఆమె ఏక్కడికి వెళ్లాలో తెలియక అయోమయానికి లోనయ్యింది. సర్కిల్ అధికారులు ఇ.ఎస్.ఐకి వెళ్ళమని చెప్పడంతో తన జీవనోపాధి ఏమవ్వాలి, ఎలా జీవితం సాగించాలనే మనోవేదనకు లోనయ్యింది. ఈ.ఎస్.ఐకి వెళ్ళిని వారిచ్చే సగం వేతనంతో కుటుంబాన్ని ఏ విధంగా నెట్టుకు వచ్చేదని ఆమె దిగులు చెందుతోంది. ఎంటమాలనీ సిబ్బంది ఫాగింగ్ చేసి చేసి క్రింద పడ్డ డిజిల్‌ను తుడిచి వేస్తే ఈ ప్రమాదం జరిగేది కాదుకదా. ఇంతటి నిర్లక్ష్యం ఏంటని పలువురు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు సిబ్బందిపై సర్కల్ అధికారులు చర్యలు తీసుకుని బాధితురాలు పద్మకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## మదర్ డెయిరీలో ఘనంగా భోనాల వేడుక



అమ్మవారికి సమర్పించేందుకు ఘటాలను తీసుకువెళ్తున్న చైర్మన్, పాలకవర్గ సభ్యులు.

**హయత్ నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త :**
హయత్‌నగర్ లోని నార్ముల్ మదర్ కార్యాలయంలో బోనాల ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. సంస్థ చైర్మన్ గుడిపాటి మధు సూదన్ రెడ్డి, ఎండీ కృష్ణ, పాలక వర్గ సభ్యులు హాజరై కార్యాలయం ఆవరణలోని గండి మైసమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... సంస్థలో పనిచేసే ఉద్యోగులంతా అన్ని పండుగలను కలసికట్టుగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



**బోడుప్పల్ ,ఆగస్టు 21 ప్రభాతవార్త :** బోడుప్పల్ నగర అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం కమిషనర్ శైలజ ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బంగారు మైసమ్మ ఆలయం నుండి ఫ్రీ విలేజ్ వరకు కొనసాగుతున్న రోడ్ విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... రాబోయే రోజుల్లో ఈ రహదారి పూర్తవడం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయి. ట్రాఫిక్ కష్టాలు తగ్గడంతో పాటు స్థానిక వ్యాపార వర్గాలకు కూడా ఉపశమనం కలుగుతుంది. కాబట్టి పనులు వేగవంతంగా, నాణ్యతకు ఎలాంటి విఘాతం లేకుండా పూర్తిచేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ,సీనియర్ నాయకులు పూలకండ్ల జంగారెడ్డి డిపిఓ కావ్య, అధికారులు పాల్గొన్నారు.